వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 05 అక్టోబర్ 2023

# రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తాం..

## – చంద్రబాబును సీఎంగా చేసుకుంటాం

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు తిరస్కారం తప్పదని గ్రహించిన జగన్ చంద్రబాబును నిర్బంధిస్తే టీడీపీ శ్రేణులు బయపడి పారిపోతారని కుట్ర చేసి బాబును అక్రమ కేసులో జైలుపాలు చేశారని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్ర బాబును సీఎంగా చేసుకుంటామని ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేసి సాధించు కుంటామన్నారు. బుధవారం కడపలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో చంద్రబాబు అక్రమ అరెస్టు, నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ బెస్తలతో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్య క్రమంలో ఆవుల వెంకటేష్, పోలి సాయి, వర్దిబోయిన రాము, నారాయణ, శ్రీను, సుబ్బయ్య, నగేష్, చిన్నప్ప పాల్గొన్నారు.

# టియర్ గ్యాస్‌ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి

## – టియర్ గ్యాస్‌ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి
## – సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ సిద్ధార్థకౌశల్

**కడప క్రైం, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



అల్లరిమూకలను చెదరగొట్టడంలో టియర్ గ్లాస్ (బాష్ప వాయువు) కీలక పాత్ర పోషిస్తుందని అవసరమైన సమయాల్లో టియర్ గ్యాస్‌ను సమర్ధ వంతంగా వినియోగించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యా లయంలో టియర్ గ్యాస్ పరికరాలు, షెల్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ వెంకటకుమార్, ఆర్ఐ వీరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ పథకాల వెల్లువ

## డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



కడప అక్టోబర్ 4, ప్రభాతవార్త

బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...8/4 డివిజన్ కార్పొరేటర్ ఏ. లక్ష్మి దేవి, ఇంచార్జి ఏ. బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం-4 పరిధిలోని శంకరాపురం బజాజ్ షో రూమ్ వీధి నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకు రాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ ఏ. లక్ష్మీ దేవి, ఇంచార్జి ఏ. బాలకృష్ణ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, ఇతర కార్పొరేటర్లు నాగేంద్ర ప్రసాద్, నగర వైసిపి అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ తోటా కృష్ణ, నాయకులు జయచంద్రా రెడ్డి, అరీఫుల్లా, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకురాళ్లు టివి సుబ్బమ్మ, మూలే సరస్వతి, మరియ, విజయకుమారీ కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలు

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





**రామాపురం, అక్టోబరు 4, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అర్హత ఉంటే ఇళ్ల ముంగిటకే సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడమే తన లక్ష్యమని వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాచపల్లె గ్రామంలో బుధవారం ఉదయం ఉండే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయునివారిపల్లె, పోలిమేరపల్లి ఎగువ ఉప్పరపల్లె, గంగనేరు హరిజనవాడ, గంగనేరు, వడ్డెపల్లె, రాచపల్లెలో ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మూడన్నేళ్ల పాలనలో ప్రతి ఇంటికి వేలాది, లక్షలాది రూపాయలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు వైఎస్ఆర్ ఆసరాతో తమ జీవితాలలో జగనన్న వెలుగులు నింపారని ఎమ్మెల్యేకి తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా మేలు జరిగిందని తెలిపారు. పల్లె పల్లెనా ఇంటింటా శ్రీకాంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం లభించింది. కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాతరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధనరెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ద్వారకనాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, స్థానిక నాయకులు వెంక టేశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గణేష్‌కుమార్‌రెడ్డి, లోకేష్, హరి, నాగార్జున

# మండలంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

## – రైతుల సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు

**చక్రాయపేట, అక్టోబర్ 4ప్రభాతవార్త:**



మండలంలోని ఐటిఐ కార్యాలయంలో బుధవారం రైతులతో సమీక్షా జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం తహశీల్దార్, ఎంపిడివో, మండల ఇన్‌ఛార్జ్ వైస్. కొండారెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల సమస్యలు తెలుసుకుంటూ ఇది స్పందన కార్యక్రమం ఖచ్చితంగా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మండలంలో 16 పంచాయతీలకు సంబంధించి సురభి, కల్లూరిపల్లి గ్రామాల్లో దాదాపు ఎక్కువ శాతం సమస్యలు ఉన్నాయని వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. మండలంలో అన్ని గ్రామాల సంబంధించి పలు సమస్యలను రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపారు. రైతుల సమస్యలపై కలెక్టర్ విడివిడి రైతులను పిలిచి ఆ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిలు, సిఐ గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వారం చంద్రబాబు బయటకు.. అవినాష్‌రెడ్డి లోపలికి

## దీక్షా శిబిరం వద్ద మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

పులివెందుల, అక్టోబరు 04, ప్రభాతవార్త :

న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని, వచ్చే వారంలో తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, హత్యచేసి బెయిల్‌పై తిరుగుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జైలులోపలికి వెళ్తారని మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందుల తెదేపా కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గంలోని అన్ని



మండలాల నాయకులు, కార్యకర్తలు దాదాపు 40మంది రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరం వద్ద బీటెక్ రవి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెట్టిన కేసులో సుప్రీంకోర్టు చంద్రబాబునాయుడు పాత్రపైన సాక్ష్యాధారాలు చూపాలని అడిగితే సీఐడీ లాయర్లు సాక్ష్యాలు చూపించకపోవడం, కోర్టు అడిగిన ప్రశ్నలకు వారి వద్ద నుండి సమాధానం లేకపోవడమే అది తప్పుడు కేసు అని అర్థమవుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టించి ప్రతిపక్షాలను భయపెట్టి ఎన్నికలను ఏకపక్షంగా జరుపుకోవాలని చూస్తున్నారన్నారు. ఏ వర్గ ప్రజలు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరని, ప్రజలు జగన్ పాలనను అసహ్యించుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం తథ్యమని, మళ్లీ ప్రజాప్రభుత్వం వస్తుందని ఆయన అన్నారు. బీటెక్ రవికుమారుడు రామిరెడ్డి, సోదరుడు జోగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు తూగుట్ల సిద్దారెడ్డి, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, తొండూరు మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంకిరెడ్డి, సింహాద్రిపురం మండల సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, వేంపల్లె దేశం వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్లు తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు విజయ కుమార్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి కార్యదర్శి మహబూబ్ బాషా, వేంపల్లె షరీఫ్, అన్ని మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, కాంబల్లె గంగాధర్‌రెడ్డి, రమణా రెడ్డి, ఖాసిం, రవి, దేవి, బింగి లక్ష్మిదేవి పాల్గొన్నారు.







-: లోపలి పేజీల్లో :-

మీడియాపై దాడులను ఖండించండి 2లో

మరమ్మతుకు నోచని విద్యుత్ స్తంభం 2లో

# రోగుల సంతృప్తి ప్రభుత్వ లక్ష్యం

## – ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య

**రాయచోటి, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



జగనన్న ఆరోగ్య సురక్షకు హాజరయ్యే రోగుల సంతృప్తిపై ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. బుధవారం సీఎం కార్యాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరయ్యే రోగుల సంతృప్తి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంపై ప్రజలందరికి తెలిసే విధంగా వివిధ మార్గాల్లో ప్రచారాన్ని చేపట్టాలని కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశం విశాలంగా ఉండేటట్లు చూసుకోవాలని పోల్డర్లు, బ్యాగులు కొరత లేకుండా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ పూనం మాల కొండయ్యతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని అక్టోబరు 4వరకు అన్నమయ్య జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 73 చోట్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పట్టణ ప్రాంతాల్లో 3 చోట్ల నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య, డీసీహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్, జిల్లా గ్రామవార్డు సచివాలయ అధికారి మనోహర్ రాజు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మార్చేందుకే అక్రమ కేసులు

## – మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి, అక్టోబరు 4, ప్రభాతవార్త

ప్రజల దృష్టి మార్చేందుకే అక్రమ కేసులతో ప్రతిపక్షాలను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెదేపా కార్యాలయం ఆవరణలో బుధవారం తెదేపా శ్రేణులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఉద్దేశించి రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసీపీ నిరంకుశ పాలన పట్ల అసహనంతో ఉన్నారని ఏడిపించేవారు ఏడ్చే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. 2004లో తండ్రి పాలన అడ్డం పెట్టుకొని అక్రమార్జనకు పాల్పడిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని రూ.45 వేల కోట్లు స్కాం చేసి 38 కేసుల్లో ముద్దాయి, 11 సీబీఐ, ఏడు ఈడీ కేసుల్లో ఇరుక్కుని 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్థుడన్నారు. టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆధరణ తట్టుకోలేక ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ చంద్రబాబుపై తప్పుడు కేసులో అరెస్టు చేయడాన్ని సామాన్య ప్రజలు సైతం అర్థమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం నాయకుడు శివారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

## – పోలీస్ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ వెల్లడి

## ప్రతి శుక్రవారం సిబ్బంది కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌డే

**కడప క్రైం, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు సంక్షేమ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం పోలీసు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎలాంటి సంక్షేమ చర్యలు అమలవుతున్నాయో సమీక్షించారు. వీటిని కొనసాగించడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకొచ్చేందుకు వీలుగా ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. సిబ్బంది తమ ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, డీపీవో జ్యోతి, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలంరెడ్డి, ఆర్ఎస్సై రామస్వామి రాజు, జూనియర్ అసిస్టెంట్ మహజాబీన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

## హజ్‌హౌస్‌కు నూతన శోభ

కడప అక్టోబర్ 4, ప్రభాతవార్త



హజ్ హౌస్ కు అన్ని విధాల మౌలిక వసతులు కల్పించి త్వరలో జిల్లా వాసులకు అందు బాటు లోకి తెస్తామని డిప్యూటీ సిఎం అంజాద్ బాషా అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో హజ్ హౌస్ రెన్నోవేషన్‌పై ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు, హజ్ హౌస్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... కడపలో నిర్మాణం జరిగి అసం పూర్తిగా ఉన్న హజ్ హౌస్ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పది కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హజ్ హౌస్ అభివృద్ధికి ఐదు ప్యాకేజీలుగా విభజించి ఒక్కొక్క దానికి రెండు కోట్లు చొప్పున మొత్తం ఐదు ప్యాకేజీలకు పది కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు హజ్ హౌస్ లో చేపట్టే పనులపై ఇచ్చిన పిపిటి ప్రపోజల్ ప్రజెంటేషన్ చూడడం జరిగిందన్నారు. ఐదు ప్యాకేజీలకు సంబంధించి హజ్ హౌస్ కమిటీ సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు త్వరలోనే టెండర్ ప్రక్రి య పూర్తిచేసుకుని హజ్ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు అందరి సహకారంతో హజ్ హౌసును త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఈవో అబ్దుల్ ఖాదర్, కడప హజ్ హౌస్ కమిటీ ఛైర్మెన్ గౌస్లాజం,ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమి టెడ్ అధికారులు అభిషేక్ బాలాజీ, మున్సిపల్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను గెలిపించుకోవడమే వైసీపీ లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకొనే దిశగా ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి చివరకు సీఎంగా జగన్ ను గెలిపించుకోవడమే వైసీపీ శ్రేణుల లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శేఖర్ రెడ్డి పార్టీ రెడ్డి కళ్యాణ మండపంలో ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు నుండి 20వ వార్డు లలోని సచివాలయ కన్వీనర్లు గృహసారధుల శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రెండవ సారి సీఎంగా జగన్‌ను గెలిపించు కోవడమే అన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని 19 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పూర్తి చేసిన అనంతరం 10 రోజుల ఉండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్లు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు ఆ సచివాలయ పరిధిలోని కౌన్సిలర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమ వివరాలను ఐపాడ్ ప్రతినిధి వైసిపి శ్రేణులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి జెసిఎస్ ఇన్చార్జి కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్లు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2వ రోజుకు చేరిన ఎస్టీల నిరసన దీక్షలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీ సమీపంలోని ఎస్టీలకు కేటాయిస్తూ ఇచ్చిన స్థలాలను కొందరు భూస్వాములు అక్రమంగా వెంచర్లు వేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఎస్టీలు చేస్తున్న నిరసన దీక్షలు బుధవారం రెండో రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా 2002 సంవత్సరంలో భూస్వాముల కొరకు ఎస్టి భూములు అన్యాక్రాంతం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటరమణ పేర్కొన్నారు కానీ భూస్వాములకు మే 2002లో నాలుగు నెలలకే రిజిస్టర్ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు 2013లో రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలు కేటాయించేటప్పుడు ఆ భూమి రిజిస్టర్ భూమి అని ఎక్కడా చెప్పలేదన్నారు 2023లో విశ్వాములు వెంచర్ మొదలు పెట్టిన తర్వాత ఎస్టిలకు భూములు మింగిన సంగతి తెలిసిందన్నారు. ఈ భూములను ఎస్టి ఎరుకల వారు అన్యాక్రాంతం చేశారా లేక రెవెన్యూ అధికారులు చేశారా అని నిలదీస్తూ రెండవ రోజు బాధితులైన ఎస్టీలు దీక్షలు కొనసాగించారు ఎస్టి ఎరుకల నిరుపేద జీవితాలను దీన పరిస్థితులను అధికారులకు భూస్వాములకు చేతులు జోడించు మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలలో వెంకటరమణ చిన్న గంగాధర్ చెన్నమ్మ రామసుబ్బులు గంగమ్మ పాల్గొన్నారు

## ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే ఓటర్ల జాబితా

ఆర్డీఓ రామకృష్ణారెడ్డి

రాజంపేట,అక్టోబర్ 4 ప్రభాతవార్త;



ఎన్నికల కమీషన్ నిబంద నల మేరకే ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తామని ఆర్డీఓ రామ కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటరు జాబితా తయారీ సర్వేపై రాజకియ నేతలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నేతలు ఇచ్చిన ఫర్యాదులను విచారించి తగిన వివరణ ఇచ్చామన్నారు. నిబంధనలమేరకే కార్య క్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు,పలు రకాలైన విషయాలపై ప్రసంగించారు. అవసరమైన మేరకూ చర్యలు చేపట్టాలని ఆయన కోదారు.

## ఏఐటిఎస్‌లో మహిళా ఎన్‌సిసిల ఎంపిక

రాజంపేట,అక్టోబర్ 4 ప్రభాతవార్త;

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఐదుమంది ఆంధ్రా బెటాలియన్,తిరుపతి వారు ఎన్‌సిసి సెలక్షన్ ఈ విద్యా సంవత్సరం నిర్వహించారు.కార్యక్రమానికి ధర్మవీర్ సింగ్,సుబేదార్ నాయక్, భరత్‌కుమార్, హవల్దార్‌లు విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షకు 85 మంది పాల్గొనగా ఇందులోంచి 55 మందిని ఎంపిక చేయడం జరిగింది.గౌరవ కార్యదర్శి డాక్టర్ చొప్పా ఎల్లారెడ్డి,ప్రిన్స్‌పాల్ ఎస్ఎంవి నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## 6న ఆగస్త్యేశ్వరాలయంలో మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 4, ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున ఉన్న అగస్త్యేశ్వరస్వామి దేవస్థానము నందు ప్రతీ మాసములో వచ్చు నటువంటి ఆరుద్ర నక్షత్రం (శివుని నక్షత్రం) రోజున మృత్యుంజయ హెూమము అక్టోబర్ 6వ తేదీన జరుపబడునని ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘ రామిరెడ్డి, కార్యనిర్వాహాధికారి శంకర్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మృత్యుంజయ హెూమము విశిష్టత - ఫలితములు అపమృత్యు దోషములు తొలగి, ఆయుష్యాభి వృద్ధి జరుగునని,దీర్ఘకాలిక రోగ నివారణ జరిగి, సంపూర్ణ ఆరోగ్య వంతులు అగుదురని,నవగ్రహ దోషములు తొలగి గ్రహముల అనుకూలత చేకూరునన్నారు.

## ప్రజల ఆదరణ పొందుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకై వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోజురోజుకు ప్రజాదరణ పొందుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని దొరసానిపల్లె గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ తో పాటు గైనకాలజిస్ట్ ఐ స్పెషలిస్ట్ ఆప్తమాలజీ ఆర్థోపెడిక్ లాంటి వైద్య నిపుణులు కూడా పాల్గొంటున్నారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వంలో నిత్యం ప్రజా సంక్షేమ పథకాలతో ప్రతినిధులు ప్రజలతో మమేకమయ్యే పరిస్థితులు చూస్తున్నామన్నారు మూడు నెలలకు ఒకసారి సీఎం జగన్ శాసనసభ్యులతో నిర్వహించే సమీక్ష సమావేశాలలో ప్రతిసారి ప్రజలకు సేవ చేసి వారి నమ్మకాన్ని పొందాలని తెలిపే వారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తహసీల్దార్ నజీర్ అహ్మద్ రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి ఈ నాయకులు బలరామిరెడ్డి అరవ మునివర మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం ఎదురుగా 21వ రోజు నిరసన దీక్షలు కొనసాగించారు. ఈ దీక్షలలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, ,బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, 28 వార్డ్ లక్ష్మి దేవి , 35 వార్డ్ నాగ సుబ్బరాయుడు, 3 వార్డ్ సుబ్రహ్మణ్యం, చౌటపల్లి శివ నరసింహులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, వెంగలాయపల్లె సర్పంచ్ పాడూరి శ్రీనివాసులరెడ్డి, మధు బాబు, దేవాంగ కమిటీ రాష్ట్ర సభ్యులు అర్కట వేముల ఎల్వి రమణారెడ్డి, గడ్డం సత్యం రెడ్డి, మాజి కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, 9 వార్డ్ కరీముల్లా, అమృత నగర్ పాల సుబ్బరాయుడు, శ్రీనివాసులు , నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

గోపవరం,అక్టోబర్ 4 ప్రభాతవార్త;



మండలంలోని టి, సంద్ర పల్లె లోని పాఠశాల ఆవ రణంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్య క్రమాన్ని బుధవారం విజయ వంతంగా నిర్వహించారు. ఎంఎస్ఓ డాక్టర్ మద్రిపాటి నాగరాజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా పదకం వల్ల ప్రజలకు ఎన్నో ఉపయోగాలున్నాయనారు.ఇప్పటికే మండ లంలో జరిగిన కార్యక్రమాలను ప్రజలు పద్వినియోగించుకోన్నారన్నారు. మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యం అన్నారు. ఈఓపిఆర్‌డి షేక్‌హసీనా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మెరుగైన పధకాల వల్ల గ్రామీణాభివృద్ధి చెందుతుదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, సర్పంలు శ్రీనాద్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి,ఎంపిడిఓ చంద్రమౌళి, కార్యదర్శులు నిఖిత, వెంకటసుబ్బయ్య,మోషయ్య,సిబ్బంది పాల్గోన్నరు.

## మహిళ మృతి



పోరుమామిళ్ల,అక్టోబర్ 4 ప్రభాతవార్త;

స్థానిక పోలీసు స్టేషన్ వెనుక వైపు నున్న ఉర్దూ పాఠశాల ఆవరణంలో గౌషియా అనే మహిళను హత్య చేసి చంపిననట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి బుదవారం తెలిపారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుభాన్ అనే వ్యక్తి ఈ హత్యకు పాల్పడినట్లు తెలిపారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంబించామని ఆయన తెలిపారు.

## వన్యప్రాణుల దినోత్సవం



పోరుమామిళ్ల,అక్టోబర్ 4 ప్రభాతవార్త;

కాశినాయన మండలంలోని వరికుంట్ల కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఘనంగా వన్య ప్రాణుల దినోత్స వాన్ని నిర్వహించరు.ఈ కార్యక్రమం పోరుమామిళ్ళ ఎఫ్ఆర్ఓ రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్లా డిఎఫ్ఓ సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకూ కార్య క్రమాన్ని నిర్వహించామన్నారు.అదే విదంగా విద్యార్థులకు వన్యప్రాణుల గురించి పలు అంశాలను వివరించరు.ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ మోర్సి రాణి ప్రసంగించారు. కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి భహుమతులను పంపిణి చేసారు.పలు రకాలైన మొక్కలను నాటడం జరిగింది. కార్యక్రమంలో సెక్షన్ అదికారి కృష్ణ,బిట్ అదికారులు దస్తగిరి, కరుణాకర్, మల్లి కార్జున, కిషోర్‌రెడ్డి,మరియూ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని పూజలు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 4, ప్రభాతవార్త



స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు అయిన తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని దేవునికడపలో శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొర్లు దండాలతో పూజలు నిర్వహించారు. చంద్ర బాబును అరెస్టు చేయడం బాధాకరమని మీతో మేమున్నామంటూ స్వామి సన్నిధిలో ప్రార్థనలు చేయడం జరిగింది. కార్యక్రమం లో తెదేపా కార్యకర్తలు రమణ, హరి, దుర్గాప్రసాద్, సురేష్, బత్తల శ్రీనివాసులు, మస్తాన్ పాల్గొన్నారు.

## 21న ప్రత్యేక లోక్‌అదాలత్

కడప లీగల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:

ఈనెల 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతోందని ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ 21వ తేదీ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నందు మోటార్ వాహనాల ప్రమాదాలకు సంబంధించిన కేసులు (ఎంవీఓపీ కేసులు) మరియు రెవెన్యూ కేసులు మాత్రమే రాజీ చేసుకోవచ్చున్నారు. కక్షిదారులు కేసులు రాజీ చేసుకొని సత్వరం న్యాయం పొందవచ్చున్నారు.

## మీడియాపై దాడులను ఖండించండి

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 4, ప్రభాతవార్త:

ఢిల్లీ పోలీసులు జర్నలిస్టులు, స్టాండ్ ఆఫ్ కమెడియన్‌లు, వ్యంగ్య రచయితలు, శాస్త్రవేత్తలు, సాంస్కృతిక చరిత్రకారులు వ్యాఖ్యాతల ఇళ్లపై దాడులు చేయడాన్ని వారిపై క్రూరమైన ఉపా చట్టం ద్వారా వివిధ సెక్షన్ల ప్రయోగించి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడాన్ని ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ ఖండించారు. ఇది మీడియాపై భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రాథమిక హక్కులపై హేయమైన దాడి అని గత 9ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం బీబీసీ, న్యూస్ లాండ్రీ, దైనిక్ భాస్కర్, భారత్ సమాచార్, ది కాశ్మీర్ వాలా, ది వైర్ వంటి వివిధ మీడియా సంస్థలను అణచివేయడానికి వేధించడానికి మరియు భయపెట్టడానికి దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తోందని ఇప్పుడు న్యూస్ క్లిక్‌తో సంబంధం ఉన్న వారందరిపై దాడులు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల తరుపున ఉద్యమిస్తున్న మీడియాను లక్ష్యంగా చేసుకొని వారిని హింసించడం మరియు అణచి వేసేందుకు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య భావాలు కలిగిన దేశ భక్తులందరూ ఐక్యంగా ఉద్యమించాలని వి.కృష్ణమోహన్ పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే రవిరెడ్డిని సన్మానించిన పస్తం అంజి

కడప కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:



బుడగ జంగాలను ఎస్సీలో కలిపేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం కడపలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానిం చారు. ఈ సందర్భంగా వైకాపా నేత అంజి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బేడ బుడగ జంగం వారికి మేలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు యాసీన్ బాషా, బుడగ జంగం నాయకులు లక్షుమయ్య, రాముడు, ఆంజనేయులు, చిన్న వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుత కార్యక్రమం

– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్

కడప కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష ఒక అద్భుత కార్యక్రమమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యరంగాలను గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆయా రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇంటి వద్దకే వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం శుభపరిణామమన్నారు.

## మద్యపానాన్ని నిషేధించాలి

కడప కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:

ఏపీలో మద్యపానాన్ని నిషేధం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన విజయ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్ జగన్ ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. కడప రిమ్స్ హాస్పిటల్‌లో మద్యం తాగి అనారోగ్యంతో లివర్ సమస్యతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. బ్రెడ్డు, పండ్లు అందించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సురేంద్ర, శ్రీకాంత్, చంద్రారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, కల్యాణ్, ఓబీసీ మోర్చ ప్రభు పాల్గొన్నారు.

## రక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం

కడప కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:



రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్‌కుమార్, చైతల్య ఆధ్వర్యంలో స్థానిక మాసాపేటలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా శ్రమ దానం చేశారు. వీధుల్లో పిచ్చి మొక్కలు తొలగించి కొంత భాగం పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన చుట్టు పక్కల పరిసరాలను మనమే పరిశుభ్రంగా తీసుకోవాలని కోరారు. డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. కార్యక్రమంలో నిర్మలా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కారుణ్య ప్రకాష్, రత్నకుమార్, వినూత, మరియు రక్షణ వాలంటీర్లు రత్నమ్మ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వస్త్రదానం..



పెండ్లిమర్రి, అక్టోబరు 4, ప్రభాతవార్త:

జునపాల వరహాల్ వినోద్‌కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండల కొండూరు గ్రామంలోని మాల వాడలోని 42 మంది పేద మహిళలకు, 7 మంది విద్యార్థులకు వస్త్ర దానం చేయడం జరిగింది. ట్రస్ట్ మేనేజర్, డైరెక్టర్ జునపాల మరియమ్మ జోసఫ్ 4వ వర్ధంతి సందర్భంగా వారి ఆత్మ కోసం తల్లి జ్ఞాప కార్థం బుధవారం వస్త్ర దానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రమీల బాలస్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ జంతు దినోత్సవం

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త

ప్రపంచ జంతు దినోత్సవాన్ని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డా.పి.రవిశేఖర్ మాట్లాడుతూ వైవిధ్య భరితమైన జంతువుల ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని జంతువుల పట్ల కూడా మానవతా దృక్పథంతో ప్రవర్తించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సావిత్రి మాట్లాడుతూ ప్రతి జాతి కూడా జీవసమతుల్యతను కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని జీవ జాతులను కాపాడుకోవడం ముందున్న ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్ర కుమార్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరాడుతున్న తుపాకుల మణి

ఓబులవారిపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజక వర్గం లోని ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు పంచాయతీ రెడ్డిపల్లి కట్ట శ్రీ లక్ష్మీ నరసింహ ఎస్టీ కాలనీ గ్రామానికి చెందిన తుపాకులు మణి ఇటీవల చేపలు పట్టుకునేందుకు సాయంత్రం వేళల్లో ఉంట వద్దకు వెళ్తుండగా అక్కడ కొందరు పంట యజమానులు వ్యవసాయ పంట పొలాల్లో 11 కేవీ విద్యుత్తు వైర్లు పంటకు రక్షణగా తీసి ఉండడంతో ప్రమా దవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి మణికి సగం భాగం పూర్తిగా కాలిపోయి మృత్యువుతో పోరాడుతున్నాడు. పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడాలని ఆ నిరుపేద కుటుంబం మానవతా వాదులను కోరుతున్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

రాయచోటి రూరల్, అక్టోబరు 4, ప్రభాతవార్త

సెప్టెంబరు 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు గిరీష, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉర్దూ ఉపాధ్యాయులకు ఉర్దూ ఉన్నత పాఠశాల మార్కెట్‌లో పాఠశాల ప్రధానోపాధ్యా యుడైన షామీర్ బాషా మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో, విశేష కృషి చేసిన గాలివీడు మండలం నూలివీడు ఉన్నత ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మున్వర్ బాషా, ప్రముఖ ఉర్దూ కవి మహమ్మద్ హాసీ, ఉన్నత పాఠశాలల ఉపాధ్యా యులు సయ్యద్ సునీర్, ఉర్దూ ఉపాధ్యాయులకు జిల్లా అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జంతు దినోత్సవం

మైదుకూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి అధ్యక్ష తన బుధవారం ప్రపంచ జంతు దినోత్సవంను ఘనంగా జరిపారు. కార్యక్రమ నిర్వాహకులు, జంతుశాస్త్ర అధ్యాపకులు నరసింహ రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జంతువుల పరిరక్షణ అందరి బాధ్యత అని, మానవులు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలంటే జంతువులను కాపాడుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి మాట్లడుతూ ఆవరణ శాస్త్రం, జీవ వైవిధ్యంలో జంతువుల పాత్ర చాల కీలకమైనదని అరుదైనా మన ప్రాంతంలో అంతరించి పోవటానికి దగ్గరగ ఉన్న కలివికోడి ప్రాముఖ్యాన్ని వివరించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా! పి వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సర ప్రధానాంశం " బిగ్ ఆర్ స్మాల్, వి లవ్ థెం అల్" అనే నినాద ప్రాముఖ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు అయ్యవారురెడ్డి, జీవ శాస్త్ర విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు,

## మరమ్మతుకు నోచని విద్యుత్ స్తంభం

ఖాజీపేట అక్టోబర్ 4, ప్రభాతవార్త



బీచువారిపల్లె నుండి రావుల పల్లెకు మధ్యలో కంపచెట్లలో విద్యుత్ స్తంభం ఉన్నది. సదరు జేఎల్ఎంకి లైన్మెన్ గారికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా తరచూ బ్రేక్ డౌన్ అవుతుందని చెప్తున్నా పట్టించుకోని స్థితిలో ఉన్నారు. సదరు సిబ్బంది ట్రాన్ఫారం ఫీజు పోతే 300 రూపాయలు వసూలు చేస్తున్నారని డబ్బు వసూలు మీద ఉన్న శ్రద్ధ డ్యూటీ చేయడంలో ఉండదని శనివారం సాయంత్రంనుండి సోమవారం వరకు లైను బ్రేక్ డౌన్ అయిన ఫోను కూడా ఎత్తే స్థితిలో సదరు జేఎల్ఎం ఉండరని రైతులు వాపోతున్నారు. ఇక ఖాజీపేట మండలంలో ఎక్కడ చూసినా ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు మరియు చేతులకు అందుతున్న విద్యుత్ లైన్లు ఖాజీపేట గత కొద్ది కాలంగా అసిస్టెంట్ ఇంజనీర్ లేకపోవడం ప్రస్తుతం ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ వున్నా క్రింది స్థాయి సిబ్బంది పనితీరులో ఏ మాత్రం మార్పు లేదు. మండలంలో ఎక్కడ చూసినా విద్యుత్ స్థంబాల వెంబడి తీగలు అల్లుకుని , ఒరిగిపోయి చేతులకి అందేంత ఎత్తులో దర్శనమిస్తున్నాయి. ఖాజీపేట టౌన్ లో అయితే విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ఎవరికి తెలియని స్థితిలో ఉంది పై అధికారులు దీనిపై దృష్టిసారించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## 20వ రోజుకు చేరిన టిడిపి నిరాహారదీక్ష

ప్రొద్దుటూరుఅర్బన్ అక్టోబర్ 4,ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సియం సురేష్ నాయుడు నేతృత్వంలో జరుగుతున్న నిరాహార దీక్షలు 20 రోజులకు చేరుకున్నాయి. ఈ నిరాహారదీక్షలలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముక్తియార్, మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నల్లబోతుల నాగరాజు , టౌన్ బ్యాంక్ ఖలీల్, డాక్టర్ గౌస్, డి.సునీల్ రెడ్డి, ఎస్. అల్తాఫ్, ఆర్.హర్ష, టి.ప్రేమ్, బి.వర్ధన్, గంగాదర్, బి.అల్తాఫ్, ఏ.మాబుషరీఫ్, ఏ.మొహమ్మద్ గౌస్, వై.హర్ష, జి.సాయి, బి.ప్రమోద్ పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

అన్నవరం సుధాకర్‌రెడ్డి

మైదుకూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతుందని చాపాడు టిడిపి మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి అన్నారు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మైదుకూరు టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరులో బుధ వారం 22వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 25రోజులుగా చంద్రబాబునాయుడు జైల్లోనే ఉన్నారని టిడిపిని అనగదొక్కా లనే ఉద్దేశ్యంతో అక్రమ కేసులు పెట్టి నాయకులను జైల్లో పెట్టించారరన్నారు. ఈ దీక్ష శిబిరంలో పుట్టా ప్రభాకర్ యాదవ్, ఎస్సీ సెల్ కన్వీనర్ లాలా నాయక్, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, లక్ష్మీనారాయణ, బి. మఠం టిడిపి మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఖాజీపేట మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మైనార్టీ నాయకులు సలీం భాష, పాల మాబు,జిల్లా బీసీ అధ్యక్షులు మేకల బాబు, రాష్ట్ర ఐటీడీపీ అధికార ప్రతినిధి ఉమాకాంత్, మిల్లు శ్రీను, కేతవరం నారపురెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసంఘాలను గొంతునొక్కేందుకు ఎన్ఐఏ దాడులు

బిసి ప్రజాచైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు

ప్రొద్దుటూరు అక్టోబర్ 4, ప్రభాతవార్త



ప్రజల హక్కుల కోసం పోరాడే ప్రజాసంఘాల నేతల గొంతు నొక్కడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ ఐ ఏ తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు వాళ్ళ ఇళ్లపై దాడులు నిర్వహించడం, అరెస్టు చేయడం, అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు ఖండించారు. బుధవారం ఆశ్రమం వీధిలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో చైతన్య మహిళా సంఘం సభ్యురాలు ఆగమని అలియాస్ పద్మ ఇంటిపై ఎన్ఐఏ పోలీ సులు దాడులు నిర్వహించి వారి ఇంటిలో ఉన్న డబ్బును సీజ్ చేయడం దారుణం అన్నారు. తెల్లవారుజామున సోదాల పేరుతో ఇంట్లోకి దూరి కుటుం బాలను చుట్టు పరిసర ప్రాంతాల్లో ఉన్నవారిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారూ. వారి కుటుంబాల్లో వృద్ధుల ఆరో గ్యం కోసం వారు దాచుకున్న సొమ్మును ఎన్ఐ ఏ అధికారులు అక్రమంగా సీజ్ చేసి ఎత్తుకెళ్లడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. సమావేశంలో నల్లబోతుల నాగరాజు సంతన్న సుంకర వేణు జిసి పుల్లయ్య శుద్ధ దస్తగిరి గిద్దలూరు ఈశ్వరయ్య పోసా మల్లికార్జున పాల్గొన్నారు

## లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు

జమ్మలమడుగు, అక్టోబరు 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు డిపో నందు డిపో మేనేజరు చంద్రశేఖర్‌రెడ్డి గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఆధ్వర్యంలో గత నెల 1వ తేదీ నుంచి జమ్మలమడుగు–తాడిపత్రి రూటు నందు అమలు చేసిన గిఫ్ట్ స్కీంలో భాగంగా గత నెల 30 వరకు లక్కీ డిప్‌లో గెలుపొందిన ప్రయాణికులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి హారిక, 2వ బహుమతి శివశంకర్, 3వ బహుమతి నాగేశ్వరరావులు పొందారు. ప్రయాణికులు జమ్మలమడుగు, తాడిపత్రి రూటులో ప్రయాణించిన వారు టికెట్ వెనక వారి అడ్రస్, ఫోన్ నంబరును రాసి గిఫ్ట్ బాక్స్‌లో వేయడం జరిగిందని బుధవారం లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగిందని డిపో మేనేజర్ తెలిపారు.

**డాక్యుమెంట్ పోయినవి**

రాయచోటి వెంకటసుబ్బయ్య S/o ఆర్. ఎరికలయ్య డోర్.నెం. 4/23, ఖాదర్‌గాని కొట్టాల్, కడప. అగ్రికల్చర్ ల్యాండ్ డాక్యుమెంట్ నెం. 4540/2007, చెన్నూరు మం॥ చిన్నమాచు పల్లె గ్రామ పొలంలోని ఒక ఎకరా 7సెంట్లకు సంబంధించిన డాక్యు మెంటు పోయినది. ఎవరికైనా దొరికినచో తెలుపగలరు. సెల్ : 9010024639

## జగనన్న సురక్షలో 400 మందికి చికిత్స

**తంబళ్లపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె హైస్కూల్లో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 400 మందికి పైగా వైద్య సేవలు అందించినట్లు స్పెషల్ ఆఫీసర్ సందప్ప, మెడికల్ ఆఫీసర్ అనుపమ తెలిపారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మారుమూల గ్రామాల నుంచి పలు వ్యాధులతో వచ్చిన రోగులకు పలు రకాల రక్త పరీక్షలు నిర్వహించి వైద్య నిపుణులచే చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పం ప్రభుత్వానికి రావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, మల్లయ్య కొండ ఛైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, డా.మునికుమార్, సీహెచ్‌వో సుమతి, సర్పంచ్ చెనరాయుడు, మాజీ సర్పంచ్ వైవీ రమణారెడ్డి, కార్యదర్శి నరసింహులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం..

**తంబళ్లపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యకు, సహచర డాక్టర్లు, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుధవారం సీహెచ్‌సీ డాక్టర్లు తేజస్విని విశ్రాంతి రెడ్డి, సుమలత, హెడ్ నర్స్ గ్లోరీ, నర్సులు రాధ, సుజాత, రూపాలత, ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, టెక్నీ షియన్ బాలాజీ, గోవర్ధన్, సెక్యూరిటీ సూపర్ వైజర్ రెడ్డి ప్రసాద్‌లు, మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యకు దుశ్శాలు వాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధితో పాటు ప్రతి నిరుపేద రోగికి నిష్పక్షపాతంగా సేవ చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించిన డీఈ

**కలికిరి, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన గజ్జలవాండ్లపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం పథకంలో మంజూరైన నిధులతో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఇటీవల మర్రికుంటపల్లె పంచాయతీలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామంలో డ్రైనేజీ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేని కోరారు. దీంతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం పథకం ద్వారా రూ.8.50లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో పనులు జరుగుతున్నాయి. ఈ పనులను డీఈ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా మహిళలు మా వీధుల్లో కూడా డ్రైనేజీ కాలువ పనులు చేపట్టాలని డీఈ వేణుగోపాల్‌రెడ్డిని కోరారు. డీఈ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యే విధంగా చూస్తామని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, వైసీపీ నాయకులు శివాజీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, ఈవోఆర్డీ పరశురాం, వాలంటీర్ జాకీర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా రవిమాదిగ

**మదనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



ఎమ్మార్పీఎస్ అన్నమయ్యజిల్లా అధ్యక్ష లుగా వై.రవిమాదిగను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు నాగరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థా పకులు మందక్రిష్ణమాదిగ ఆదేశాల మేరకు గౌరవ అధ్యక్షులు రమణ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీనివాసులను నియమించారు. ఈ సందర్భంగా రవిమాదిగ మాట్లాడుతూ ఎస్‌ఈ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ గతంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులుగా, జిల్లా అధికార ప్రతినిధిగా పని చేయడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తిస్తూ జిల్లా అధ్యక్షులుగా నియమించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అక్టోబర్ 7న అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర ప్రారంభం అవుతుందని జయప్రదం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే దీక్షకు మండల నాయకులు సంఘీభావం

**రామసముద్రం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మదనపల్లెలో దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. నిరాహార దీక్ష కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు రాజేష్, క్రిష్ణంరాజు, మాజీ జడ్పిటిసి శివశంకర్, మిట్టపల్లె నాగరాజు, ఈశ్వర్‌రెడ్డి, మాలేనత్తం సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం

**నిమ్మనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

మండలంలోని రెడ్డివారిపల్లెలో బుధవారం జగనన్న సురక్ష ఆరోగ్యవైద్య శిబిరం జరిగింది. ఈ వైద్యశిబిరానికి 354 మంది ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలతో హాజరైనారు. ఈశిబిరంలో కంటి అద్దాలు పంపిణీ జరిగింది. ఈ శిబిరంలో ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి ప్రమీల రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నరేంద్ర, తహశీల్దార్ మంజుల, వైద్యాధికారులు రమేష్‌బాబు, దీక్షితారాణి, ఎంపిడిఓ శేషగిరిరావు పాల్గొన్నారు.

## సాహితీవేత్త షేక్ హుసేన్‌కు సన్మానం

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 4, ప్రభాతవార్త:**



కడప కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి సంస్మరార్థం ఈనెల 15వ తేదీ 10 గంటలకు కడప సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో సాహిత్యసభ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఆయన ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కథా రచయిత సాహితీవేత్త షేక్ హుసేన్ సత్యాగ్ని జీవిత సాఫల్య పురస్కారం అందుకోనున్నారని అందుకు సంబంధించిన పదివేల రూపాయలు నగదు, జ్ఞాపికను సన్మాన పత్రం శాలువాతో సత్కరించినట్లు కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్య చౌదరి తెలిపారు. ఈ సంస్థ ఆరంభించిన రెండు సంవత్సరాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవా సంస్థగా బంగారు పతకం బహుమతులు పొందినట్లు ఆయన తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరం : డిపిఓ ధనలక్ష్మి

**మదనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు ఓ వరంలాంటిదని డిపిఓ ధనలక్ష్మి, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, ఎంపిడిఓ భానుప్రసాద్, తహశీల్దార్ మహబూబ్ చాంద్, సిడిపిఓ సుజాతలు తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని బసినికొండ-2 సచి వాలయ పరిధిల జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటా సర్వే నిర్వహించి అనారోగ్యంగా ఉన్నవారిని గుర్తించి ఈ క్యాంపు ద్వారా చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వైద్యులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి

**మదనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా తిప్పి కొడుదామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మదనపల్లె ఎస్టీయూ టివి.రెడ్డి భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షులు సరోజమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ హక్కులను, కార్మిక హక్కులను కాలరాస్తోందన్నారు. ఉద్యమాలపై పోలీసులచేత ఉక్కుపాదం మోపుతున్నారని విమర్శించారు. అక్టోబర్ 31న ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయ కులు శ్రీనివాసులు, పిఎల్.నరసింహులు, లీలావతి, గంగాధర్, సురేష్‌కుమార్, నాగేశ్వరీ, గోపాల్‌రెడ్డి, తిరుమల పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కు నోటీసులు ఇవ్వడం నీచమైనచర్య

### రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు చినబాబు

**మదనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు నోటీసులు ఇవ్వడం నీచమైన చర్య అని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన కలసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అరాచకాలకు పాల్పడుతున్న వైకాపా నాయకులు, అధికారులు, పోలీసులు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పవన్‌కళ్యాన్ వారాధి యాత్ర బహిరంగసభలో రాళ్ళదాడి ఉంటుందని ముందుగానే తెలియజేసినందుకు పోలీస్ వారు వారిమీద చర్యలు తీసుకోకుండా జనసేన నేతకు నోటీసులు ఇవ్వడం నిరం కుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడు తున్న ప్రభుత్వాన్ని ప్రజలే సాగనంపేరోజులు దగ్గర పడుతున్నా యన్నారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, నవీన్, మహబూబ్‌ఖాన్, నాగరాజు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిపి దీక్షలు

**మదనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం నాటికి 21వ రోజు రిలేనిరాహరదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలే నిరాహారదీక్షల్లో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కక్షసాధింపులకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, రామక్రిష్ణ, యశశ్విరాజ్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఎస్ఎం.రఫి, మేకల రెడ్డి శేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**నిమ్మనపల్లె, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఈనెల 16న విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ వృత్తిదారుల మహిళా కార్యదర్శి శోభా అన్నారు. నిమ్మనపల్లె మండలంలో బుధవారం ఆమె కూలీల ద్వారా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీ పెంచాలని ఉపాది హామీలో 200రోజులు పని కల్పించాలని కోరారు.

## ప్రతి పేదవారికి తోడుగా జగనన్న సురక్ష

**రామసముద్రం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



మండలంలోని ఎలువానెల్లూరు పంచాయితీల్లోని ఎంపిపి స్కూల్‌లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సర్పంచ్ ఉదయ్‌శంకర్‌రెడ్డి, ఎంపిసి కుసుమకుమారి, సింగిల్‌విండో ఛైర్మెన్ కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ ఏపిలో ప్రజలకు పేద ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి అనేక పథకాలు అందించా రన్నారు. 45రోజుల పాటు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు దొడ్డిపల్లె ఆనంద, కనసాని గెవ్వన్న, ఎంపిటిసి పద్మావతి, వైస్ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెం బర్ క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసలురెడ్డి, సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు, వాలెప్ప, ఈశ్వర కేశవరెడ్డి, సుబ్బారెడ్డి, శివ, సచివాలయ కన్వీనర్ భాస్కర్, బాలాజీ, ఎంపిడిఓ నారాయణ స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్, డిటి శ్రీనివాసరావు, వైద్యాధికారిణి లీల, వైద్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిదానందగౌడ్ సేవలు మరువలేనివి..

**కడప కార్పొరేషన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**

చిదానందగౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా వారు చేసిన సేవలు మరువరానివని కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ జిల్లా అధ్యక్షులు గోవింద్ నాగరాజులు అన్నారు. చిన్న వయసులోనే ఆయన మరణించడం బాధాకరమని తెలిపారు. బుధవారం చిదానందగౌడ్ సంతాప సభలో వారు పాల్గొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పస్తం అంజి, కోశాధికారి మనుబోలు శ్రీనివాసులు, ఆర్ల గంగయ్య, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణదారులు ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

### వ్యవసాయ సంచాలకులు దీక్షకుమారి

**రామసముద్రం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎరువుల దుకాణ డీలర్లతో మదనపల్లె వ్యవసాయ సంచాలకులు దీక్షకుమారి బుధవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, యూరియాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఎరువులను ఈపీఓఎస్ మోషన్ నందు బయోమెట్రిక్ తీసుకొని విక్రయించి రషీదును తప్పకుడా ఇవ్వాలన్నారు. ధరలను స్టాక్‌బోర్డులో రోజూ నమోదు చేయాలన్నారు. సకాలంలో ఓ ఫారంలను తమ లైసెన్స్‌లో నమోదు చేసుకొని వారినుంచి మాత్రమే కొనోలు చేయాలన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగులమందులు, విత్తనాలు మాత్రమే అమ్మాలని లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏఓ మోహన్‌కుమార్, సిబ్బంది ఝాన్సీ, క్రిష్ణవేణి, డీలర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష అందరికి ఆరోగ్యమస్తు

**కురబలకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల అందరికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతోందని మండల అధ్యక్షులు దస్త గిరి సాబ్, ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. బుధ వారం మండలంలోని చింతమాకులపల్లె గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ విమలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన 350మంది మెడికల్ క్యాంపులో ఈ వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇలాంటి క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శ్రీధర్ అన్నారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ లక్ష్మీపతి, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, వైద్యాధికారులు క్రిష్ణన్‌దాస్, రాజేశ్వరీ, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్ పాల్గొన్నారు.

## విశ్వం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కురబలకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**



అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంబిఏ చివరి సంవత్సరం విద్యార్థులకు బెంగుళూరు కు చెందిన ఇంటెరిపార్ట్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు 150మంది ఎంబిఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులకు శిక్షణా కాలంలో మొదటిసంవత్సరం రూ.35 వేలు, శిక్షణ అనంతరం ఏడాదికి గరిష్టంగా రూ.7లక్షలు జీతం అందజేయనున్నట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెని ప్రతినిధి మంజునాథ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గెంటివేశారని మహిళ ఆవేదన

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

భర్త ఇంటినుండి గెంటివేశాడని ఓ మహిళ ఆవేదన వ్యక్తపరిచింది. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌ను ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయాన్ని విలేకర్ల ముందు గోడు వెల్లబోసింది. మదనపల్లె మండలం వేంపల్లి పంచాయితీ బండకాడపల్లెకు చెందిన భాస్కర్ భార్య సుజాత కూలిపనులు చేసేది. భాస్కర్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొన్నాడు. దీంతో తరచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల భాస్కర్ సుజాతతో గొడవ పడి, కొట్టి ఇంటినుంచి బయటకు పంపివేశాడు. సుజాత నిమ్మనపల్లె మండలం యర్రాతివారిపల్లెలోని పుట్టినింటికి వెళ్లిపోయింది. తనకు జరిగిన అన్యాయంపై తాలూకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమెకు బిజెపి నాయకురాలు రేవతి అండగా నిలిచారు. తమకాపురాన్ని నిలబెట్టాలని వేడుకోంటోంది.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**కలకడ, అక్టోబరు 04 ప్రభాతవార్తః**

మండలంలోని బాటవారిపల్లెలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రెవెన్యూ డివిజినల్ అధికారి రంగస్వామిలు పాల్గొని మాట్లాడుతూ ప్రజలు సమస్యలు ఏవైనా ఉంటే మాదష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కారం చూపించడం జరిగింది. అనంతరం ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవిరవికుమార్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి తహశీల్దారు ప్రదీప్ జిల్లా సానతయి అధికారులు అందరూ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

## టైర్ సంరక్షణ పక్షోత్సవాలు

**పీలేరు, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజీ ఆవరణంలో బుధవారం డిపో మేనేజరు బండ్ల కుమార్ ఆద్వర్యంలో టైర్‌సంరక్షణ పక్షోత్స వాలు సందర్భంగా అన్నమయ్య చిత్తూరు జిల్లాల డిప్యూటీ చీఫ్‌మెకానికల్ ఇంజినీర్ జి.నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా విచ్చేసి అన్ని విభాగాలను తనిఖీ చేసినారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ గ్యారేజీ కార్మికులను ఉద్దేశించి టైరు జీవిత కాలాన్ని పెంచుకొనుటకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తెలియపరిచారు. టైర్లకు కావలసిన ముఖ్యమైన గాలిని వారంలో రెండు సార్లు తనికీచేసి నింపడం మెకానికల్ డిప్లెక్షన్ వెంటనే సరిచేయాలని టైరు అసెంబ్లింగ్ సరైన విధానంలో చేసి టైరు జీవిత కాలాన్ని పెంపొందించుకుని తద్వారా టైర్లపైన ఖర్చు ను తగ్గించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలోఎమ్ఎఫ్ హరినాథరెడ్డి, హబీబుల్లా, నరసింహారెడ్డి,తదితర గ్యారేజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో వ్యక్తి అరెస్టు

**కేవి.పల్లె, అక్టోబరు 04 ప్రభాతవార్తః**

మండలంలోని నూతనకాలువకు చెందిన రామాంజులును అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిందితుడు రామాంజులు గతంలో మండలంలోని నూతనకాలువలో ఉండేవాడని ప్రస్తుతం తిరుపతి కొర్లకుంటలో నివసిస్తున్నారని తెలిపారు. ఇతనిపై పలు కేసులు నమోదు కావడం వల్ల బుధవారం అరెస్టు చేసి రిమాండుకు పంపామని ఆయన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

### – రాయచోటి ట్రాఫిక్ ఎస్సై ఎస్ఎండీ రఫీ

**రాయచోటి, అక్టోబరు 4, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ట్రాఫిక్ ఎస్సై ఎస్ఎండీ రఫీ, ఏఎస్ఐ జోసెఫ్‌లు వాహనాల తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి పలు వాహనాలను తనిఖీ చేయడమే కాకుండామద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హతలేని వారికి ఓటు కల్పించడం తగదు

**పీలేరు, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రతివారం జరిగే నూతన ఓటర్ల నమోదు, మతి చెందిన వారి ఓటర్లు తొలగింపు , పెళ్లైన వారి ఓట్లు తొలగింపుపై క్షుణ్ణంగా పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెదేపా శ్రేణులు నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకష్ణ దష్టికి తీసుకెళ్లారు. అన్నమయ్య జిల్లా పీలేరులో 18 ఏళ్లు పూర్తికాక ముందే ఆధార్ , ఎస్ఎస్‌సీ మార్కులిస్టు కలిగిన యువతీయువకులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి ఓటు హక్కు కల్పిం చడం చట్ట వ్యతిరేకమైన నేరమని దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెదేపా శ్రేణులు కోరారు. కలికిరి మండలంలోని ఫత్తేగడ పంచాయతీలోని బూత్ నెంబరు 180ను పాలెం నుంచి గొల్లతోపుకు మార్చడం, గుర్రంకొండ మండలంలోని నడిమికండ్రిగ 9వ బూత్‌ను మొటుక మార్చడం తగదని అందుకు మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉన్నతాధికారి గోపాలకష్ణ మాట్లాడుతూ మీరు ఇచ్చిన వివరాలు బీఎల్‌ఓలు వీఆర్‌ఓలకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి తహశీల్దార్లు , ప్రతిపక్ష పార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యసేవలు

**కేవి.పల్లె, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



రాష్ట్ర సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల వద్దకే వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారని ఎం.వి.పల్లె సర్పంచి రత్నాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యంవి.పల్లె సచివాలయంలో సర్పంచి ఆద్వర్యంలో జగనన్న ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపినీ చేశారు. శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతి సౌకర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ప్రత్యేకాధికారి విశ్వనాథ్, డాక్టర్ శ్యామల, రేష్మ, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు రెడ్డెప్పరెడ్డి, రాజారెడ్డి,ద్వారకనాథరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు రక్ష

**పీలేరు, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష లాంటిదని మండల ప్రత్యేకాధికారి నాగరాజ అన్నారు. బుధవారం మండలంలోని బాలంవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలో 359 మంది ప్రజలు హాజరైయ్యారు. వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపినీ కార్యక్రమంలో ఎంపీడీఓ మురళీ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప, డాక్టర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంటును పరిశీలించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం

**పీలేరు, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



విశాఖ ఉక్కు పరిశ్రమను రాష్ట్ర ఏఐవైఎఫ్ బందం పరిశీలించారు. పరిశ్రమలంలోని వివిధ డిపార్టుమెంట్లును ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబుతో కలిసి సందర్శించిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలని నాడు కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేక పోరాటాలు చేసి 32 మంది యువకుల ప్రాణ త్యాగాలతో అనేక మంది రైతులు 25వేలు ఎకరాలు భూమిని పరిశ్రమ కోసం ఇచ్చి స్థాపించుకోవడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బాజాపా ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును కార్పోరేట్ శక్తులైన ఆదానికి జిందాల్‌కు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే అనేక రకాలుగా పరిశ్రమకు రావలసిన రా మెటీరియల్‌ను నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు 965 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా రాష్ట్రంలో కేంద్రానికి గులాంగిరి చేస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీలు అయిన వైసీపీ, తెదేపా, జనసేన నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. ప్రాంతీయ బేధాలు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ స్టీల్ ప్లాంటు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని టీఎల్ వెంకటేష్ కోరారు.

## పెరిక బలిజ కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలి

**పీలేరు, అక్టోబరు 04 ప్రభాతవార్తః**



ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో పెరికబలిజల కులస్తులకు బీసీ బీ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని పూల లోకనాథ్ తిరుపతి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాసన సభ కమిటీ ఛైర్మన్ రమేష్ యాదవ్‌రాజుగొల్ల బుధవారం తిరుపతిలో శ్రీపద్మావతి అతిధిగహం నందు వినతిపత్రం అందించడం జరిగింది. పెరికబలిజలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెరికబలిజ కులస్తులకు బీసీ బీ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని విన్నవించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాకు నివేదిక పంపుతామని శాసన సభ కమిటీ ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న మోడీ, జగన్




**వేంపల్లె, అక్టోబరు 04, ప్రభాతవార్త**

కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు నియంతృత్వ పాలనకు తెరలేపి ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. వేంపల్లెలోని ఎస్టీయూ కార్యాలయంలో బుధవారం సీపీఐ పులివెందుల ఏరియా సమితి సమావేశంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అక్టోబరు 3న ఢిల్లీలో బీజేపీ నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం, తప్పుడు ఆదేశాల ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్, తప్పుడు సమాచారం పోలీసులకు ఇచ్చి బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జాతీయ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఇళ్లు, శాస్త్రవేత్తలు, చరిత్రకారుల ఇళ్లపై దాడులు చేసి క్రూరమైన ఉపా చట్టాన్ని ఉపయోగించారన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మోదీ లాగే సీఐడీ, పోలీసులతో రాష్ట్రాన్ని పరిపాలించారని, శాంతియుత నిరసన కార్యక్రమాలను ఐపీసీ 144సెక్షన్, పోలీసు 30యాక్టు, పోలీసు ముందస్తు నోటీసుల పేరుతో శాశ్వతంగా నిషేధిస్తున్నారన్నారు. జిల్లాలోని టీడీపీ పార్లమెంటరీ ఇన్‌ఛారి శ్రీనివాసులురెడ్డి, ఇన్‌ఛార్జి మాధవిలను హౌస్ అరెస్టు చేయడం, వారి నిరాహార దీక్షా శిబిరాన్ని కూల్చివేయడం, భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కడప జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ సమావేశంలో పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శులు బాషా, బ్రహ్మం, సభ్యులు అంజనప్ప, వేముల బాష, జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కెరియర్‌పై అవగాహన సదస్సు



కడప అక్టోబర్ 4, ప్రభాతవార్త

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశా లలో ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం, విష్ణు ఐఏఎస్ అకాడమీ (హైదరా బాద్) వారి సంయుక్త అధ్వ ర్యంలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ అవగాహనతో పాటు ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం (యూనియన్ పబ్లిక్ సర్వీస్) వారు నిర్వహిస్తున్న వివిధ రకాల ఉద్యోగాల కొరకై ఈ రోజు బుదవారం కళాశాల సభా సమావేశంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కోచింగ్ సెంటర్ విష్ణుఐఏఎస్ అకాడెమీ సంస్థ (హైదరా బాద్) డైరెక్టర్ విష్ణువర్ధన్, నిషా నిజాముద్దీన్ ముఖ్య అతిథిలు గా హాజరై కెరియర్ గైడెన్స్, కౌన్సెలింగ్‌తో పాటు యూనియన్ పబ్లిక్ సర్వీస్ నిర్వహించే వివిధ పోటి పరీక్షల కొరకై విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ మొట్ట మొదటగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేసిం చుకొని పట్టుదల, క్రమ శిక్షణ, విషయ పరిజ్ఞానం అవగాహణతో ఆకలింపు, అభిరుచిని పెంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు మెలకువులు, పలురకాల సూచనలు, మార్గదర్శకాలు, టెక్నికల్ స్కిల్స్ విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం లో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రదానాచార్యులు డాక్టర్ వీఎస్ ఎస్ మూర్తి, కేఎల్ఎమ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమ్మ, అడ్మని స్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్, ప్రోగ్రాం కార్యనిర్వాహకురాలు, హ్యుమన్ రీసోర్సెస్ ఎగ్జిక్యూ టివ్ లీనా రస్తాపూర్, గ్రూప్ 1 ర్యాంకర్ ఆంజనేయులు, అంతర్జాతీయ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ నిషా నిజాముద్దీన్, కెరీర్ గైడెన్స్ స్పెషలిస్ట్ చక్రధర్, చందు, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగం సిబ్బంది, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

**– ఎమ్మెల్యే డా.బి.సుధ**



బద్వేలు అర్బన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:

బద్వేలు మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పనపల్లె సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే డా.సుధా పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా దీర్ఘకాలికమైన వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిపుణులైన డాక్టర్ల ద్వారా మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఇది ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ధీర్ఘకాల వ్యాధులను బీపీ, షుగర్, గుండెకు సంబంధం ఉన్న వ్యాధు లు, క్యాన్సర్ తదితర వ్యాధుల సమస్యలు తొందరగా కనుక్కొని సరైన సమయం లో చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామ సర్పంచి గోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు రా మసుబ్బారెడ్డి, నిపుణులైన డాక్టర్లు విశ్వనాథ్, నాగరాజు, విజయ, నర్సింహారెడ్డి, వినయ్‌కుమార్, జ్యోష్న, మండల స్పెషల్ ఆఫీసర్ ఖాదర్ బాషా, మండల అభివృద్ధి అధికారిని నూర్జహాన్, మండల తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, గణంకాధికారి, ఉపగణాంకాధికారి హరి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, ఏఎన్ఎంలు సీహెచ్‌వోలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 40% సబ్సిడీతో బుడ్డశనగ విత్తనాలు పంపిణీ



కమలాపురం, అక్టోబరు 4, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలో నూతనంగా నిర్మించిన చిన్నచెప్పలి రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనం తరం రబీ 2023కు సంబంధించిన బుడ్డ శనగ విత్తనాలను 40% సబ్సిడీతో రైతులకు పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహా య వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్‌లో గతంలో కంటే ఎక్కువగా సబ్సిడీ 40% ఇవ్వడం జరిగింది. అలాగే ఎకరాకు 25 కేజీ విత్తనాలను 40 కేజీలకు పెంచి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కమలాపురం మండలానికి ప్రస్తుతం 3910 క్వింటాళ్లు శనగలు మంజూరయ్యా యని తెలిపారు. శనగలు క్వింటాల్ పూర్తి ధర రూ.8100 సబ్సిడీ రూ.3210 పోను రైతు వాటా రూ.4860 కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి పొందాలన్నారు. రైతులు తమ వెంట పట్టాదారు పాస్‌పు స్తకం, ఆధార్‌కార్డు, సెల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలిపారు. బయోమెట్రి క్ ద్వారా శనగల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ భారతి, ఎమ్మార్వో సరస్వతి, మండల వ్యవసాయాధికారి సరస్వతి, ఎం పీడీవో జ్యోతి, డీసీసీబీ వైస్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లా రెడ్డి, చిన్న చెప్పలి ఎంపీటీసీ నాగసులోచన, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ అనిషా, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది బదిలీ

దువ్వూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలోని మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 7 మంది సిబ్బందిని ఒకే సారి బదిలీ చేశారు. వీరు పనిచేసే 13 సంవత్సరాలు అయినందున బదిలీ చేసినట్లు తెలిపారు. దువ్వూరులో ఏపీవోగా పనిచేసిన రామచంద్రారెడ్డిని మైదుకూరుకు, ఆయన స్థానంలో బి.మఠంలో పని చేస్తున్న వసంతరావును దువ్వూరులో నియమించారు. ఈసీ విజయ్‌కుమార్‌ను మైలవరం మండలానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో పవన్‌కుమార్‌ను నియ మించారు. అలాగే సీవోలు అనురాధను ఎర్రగుంట్లకు, సిరాజ్‌ను మైదుకూరుకు బదిలీ చేశారు. డిజిటల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఆంజనేయులును చాపాడుకు, బాలమునెయ్యను ఒంటిమిట్టకు, రమేష్‌ను మైదుకూరుకు బదిలీ చేశారు. వీరు బుధవారం రిలీవ్ అయ్యారు. వీరి స్థానంలో కొత్తగా వచ్చిన వారు గురువారం బాధ్యతలు చేపడతారు.

## పంట నమోదు అయిన ప్రతి రైతుకు ఈకేవైసీ పూర్తి చేయాలి

**– మండల ఏవో వెంకట కృష్ణారెడ్డి**

జమ్మలమడుగు, అక్టోబరు 4, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని పెనికలపాడు–1, కె.తిమ్మాపురం ఆర్బీకేలల్లో జరిగే ఈకేవైసీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఆర్బీకే కేంద్రానికి వెళ్లి ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కోరారు. ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి రైతులకు తెలిపారు. పంట నమోద్దైన ప్రతి రైతు ఈకేవైసీ చేసుకోవాలని కోరారు.మండలంలో వివిధ ఆర్బీకేల్లో జరిగే ఈకేవైసీ ప్రక్రియను పరిశీలించినట్లు తెలిపారు.కావునా రైతులందరూ ఆర్‌బీకేల దగ్గరికి వెళ్లి ఈకేవైసీపీ చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా దూర ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆధార్ నంబరు తెలిపి మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. తదుపరి ఆ ఓటీపీని సిబ్బందికి తెలిపి ఈకేవైసీ పూర్తి చేసుకొని అన్ని పథకాలు లబ్ధి పొందాలని తెలిపారు. ముఖ్యంగా వృద్దాప్య రైతులకు చేతి వేళ్లు అరిగిపోయి ఉండి బయోమెట్రిక్ పడకపోతే అటువంటి రైతులు రిజిస్టర్ అయిన మొబైల్ నెంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ నంబరును తెలిపి ఈకేవైసీ పూర్తి చేసుకోవ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంర్బీకే సిబ్బంది సుచరిత, జ్యోతి, గ్రామ రైతులు, గ్రామ వాలంటీర్ కావ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో న్యూట్రీషన్ ఫుడ్‌ను అందించాలి



లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు గర్భవతులకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మండల అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల సభా భవనంలో ఏర్పాటు చేసిన సంకల్ప సత్తా న్యూట్రీషన్ ఫుడ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ నీతి ఆయోగ్ వారి ద్వారా భారత ప్రధాని ఆస్పిరేషన్స్ బ్లాక్ ప్రోగ్రాం ద్వారా 500 మండలాలను భారతదేశ పరిధిలో ఎన్నిక చేశారని అందులో భాగంగా లక్కిరెడ్డిపల్లె మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రాజెక్టుగా ఎన్నిక చేయబడిందని తెలిపారు. ఇందులో భాగంగా పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ పీవో వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ఉదయ శంకర్ రాజు, మాజీ మండలాధ్యక్షులు రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సూపర్‌వైజర్లు దాదిబీ, అరుణాదేవి, అంగన్‌వాడీ వర్కర్లు మల్లి కా, ఆయేషఫా, రత్న, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప్ సస్తా హ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– సీడీపీవో సౌభాగ్యమ్మ**

ఓబులవారిపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలో భారత ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంకల్ప్ సస్తా హ కార్యక్రమాన్ని గర్భవతులు బాలింతలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో సౌభాగ్యమ్మ సూచించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం ఆరోగ్యపరమైన సమస్యలు లేకుండా ఆరోగ్యం ఉం డేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అంతేకాకుండా శ్రీమంతం అన్న ప్రసాదాలు ఆరోగ్యంగా ఉన్నారా లేదా తదితర సూచనలు, సలహాలు పాటించాల ని గర్భవతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీ సీ సభ్యులు రత్నమ్మ, వైసీపీ నాయకులు రమేష్, నాగేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ప్రాంతీయ అవార్డుకు ఎంపిక

గాలివీడు, అక్టోబర్ 4(ప్రభాతవార్త):

గాలివీడు మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ప్రాంతీయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరిలో గాలివీడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కానాల సౌభాగ్యమ్మ(బయాలజి), బి.సుబ్బరాయుడు(భౌతికశాస్త్రం), టి.రాజేశ్వరి(ఇంగ్లీషు), గోరాన్‌చెరువు పంచాయతీ పెద్దపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.నాగబసమ్మ ప్రైవేట్ పాఠశాల అయిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ నూలివీడు నుంచి కె.గంగాధర్ అనే వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇచ్చే ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరందరికీ నేడు కడపలోని జడ్పీ సభా భవనంలో ఈ అవార్డును అధికారులు ప్రదానం చేయనున్నారు. ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేశారు.

## జగనన్న సురక్ష.. ప్రజలకు ఆరోగ్య రక్ష



ఓబులవారిపల్లె, అక్టోబరు 4, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని ఎంపీడీవో విజయారావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లాయిపల్లి రాళ్లచెరువుపల్లి పంచాయతీలకు సంబంధించిన గ్రామాల్లో సర్పంచులు యువ నాయకులు జరుగు నారాయణరెడ్డి పోలి పాపిరెడ్డి అధ్యక్షతన సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్దకే వైద్యులు వెళ్లి వారికి అనారోగ్యం బారిన పడినప్పుడు వారికి కావాల్సిన మందులు సకాలంలో అందించి వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఘనంగా ప్రపంచ జంతు దినోత్సవం

వైవీయూ, అక్టోబరు 4, ప్రభాతవార్త:



జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ జంతు దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ వైవిద్య భరితమైనటువంటి జంతువుల యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకొని జంతువుల పట్ల కూడా మానవతా దృక్పథంతో ప్రవర్తించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ ప్రతి జంతువు తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని ప్రతి జాతి జీవసమతుల్యతను కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని జీవజాతులను కాపాడు కాపాడుకోవడం ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్ర కుమార్ మహేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే జగన్ ప్రభుత్వ ధ్యేయం

**– వైఎస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి**



గాలివీడు, అక్టోబర్ 4(ప్రభాతవార్త):

ప్రజల ఆరోగ్య సంరక్షణే జగన్ ప్రభుత్వ ధ్యేయం అని వైఎస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పెద్దూరు జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటినీ, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని ఆరోగ్యపరంగా మంచిగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతోందన్నారు. సీఎం జగన్ నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 310 మంది రాగా 60 మంది కంటి సంబంధిత ముగ్గురు జిల్లా ఆసుపత్రులకు రెఫర్‌చేయడంజరిగిందని కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు.కార్యక్రమంలో గాలివీడు సర్పంచ్ మిట్టిపల్లి లక్ష్మీదేవమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే), పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగభూషణ్‌నాయుడు, పిహెచ్‌సి డాక్టర్లు, వైద్య, 108 సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ కమిటీ ఏర్పాటు

**– అధ్యక్షులుగా భూమిరెడ్డి వెంకటేష్, సెక్రటరీగా జానీ సుందరం**



బద్వేలు అర్బన్, అక్టోబరు 4, ప్రభాతవార్త:

విలేకరుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు బద్వేలు వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం పట్టణంలోని ఎస్ఆర్ఎన్‌బీ కల్యాణమండపంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. బద్వేలు వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులుగా భూమిరెడ్డి వెంకటేష్, సెక్రటరీగా ఎ.జానీ సుందరం, వైస్ ప్రెసిడెంట్‌గా కె.సాంబశివరావు, సి.రాజన్న, ట్రెజరర్‌గా సుదర్శన్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా సురేష్‌బాబు, అనిల్‌కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా శివకుమార్, ఆవుల కృష్ణకిశోర్, మోహన్‌కృష్ణ, వెంకట సుబ్బయ్య(బాబు), కె.మస్తాన్‌రెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎం.రఘురాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుబ్బారావు, యు.రఘురాములు, కె.రామ్మోహన్, వెంకటరమణ, పి.రామతీర్థం, ఆర్.రాజశేఖర్‌లను నూతన కమిటీగా సర్వసభ్య సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు వెంకటేష్, సెక్రటరీ జానీ సుందరం, వైస్‌ప్రెసిడెంట్ సాంబశివరాం, రాజన్న, ట్రెజరర్ సుదర్శన్‌రెడ్డి ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు తదితరులు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో ఉన్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు బద్వేలు వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల హక్కులను కాపాడడం కోసం మరియు ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు రావాల్సిన పలు పథకాలను వచ్చేలా కృషి చేస్తామన్నారు. జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి విలేకరికి ఇంటి పట్టాలు ఇప్పించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అనునిత్యం విలేకరులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇప్పించేలా కృషి చేస్తూ జర్నలిస్టులకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, ప్రసాద్, హుసేన్, రాము, సంపత్, రవి, గురునాథ్, రహీం, రాజు, జయప్రసాద్, మౌలాలి, ప్రభాకర్, జయరాజు, రమేష్, శివశంకర్, నరసయ్య, రవికుమార్‌తో పాటు పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు వినూత్న మౌనదీక్ష



రాయచోటి, అక్టోబరు 4, ప్రభాతవార్త:

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర అధినాయత్వం పిలుపు మేరకు రాయచోటి నియోజకవర్గంలోని మండిపల్లి భవన్ లో రాయచోటి నియోజకవర్గ తెదేపా నాయకులు మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నోటికి నల్ల రిబ్బన్ కట్టి మండుటెండలో మౌనదీక్ష కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులకు రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజకవర్గం తెదేపా యువ నాయుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జోస్యం చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.

## 7 మంది ఉపాధ్యాయులు జోనల్ స్థాయి అవార్డుకు ఎంపిక



రామాపురం, అక్టోబరు 4, ప్రభాతవార్త:

అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అక్టోబరు 5వ తేదీన కడప జడ్పీ జిల్లా పరిషత్ సభాభవనంలో కడప ఉమ్మడి జిల్లాలో జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఆకేపాటి ట్రస్ట్ ద్వారా జోనల్ స్థాయి అవార్డుకు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు ఎంఈవో రామకృష్ణుడు తెలిపారు. రామాపురం మండలంలో 7 మంది ఉపాధ్యాయులకు ఈ అవార్డు రావడం హర్షణీయమన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సరస్వతిపల్లె హెచ్‌డబ్ల్యూ ఎంపీపీ పాఠశాలలో పని చేస్తున్న సి.రాణికుమారి, మేదరపల్లె పాఠశాలలో పని చేస్తున్న ఆర్వీ సౌభాగ్యలక్ష్మీ, గువ్వలచెరువు ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న పి.ఇంతియాజ్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఆనంద్ రాజు, ఎంపీపీ ఎస్.నల్లగుట్టపల్లి హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్.మల్‌రెడ్డి, ఎంపీపీ ఎస్.ఏకిలపల్లె పాఠశాలలో పనిచేస్తున్న వై.నారాయణరెడ్డి, ఎంపీపీ ఎస్.కాంపల్లి హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో పని చేస్తున్న మల్లేశ్వరికి అవార్డులు రావడంపట్ల మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరికి అవార్డులను కడప జడ్పీఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**రాజంపేట జనసేన నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు**

వీరబల్లి, అక్టోబర్ 4(ప్రభాతవార్త):



పార్టీని నమ్ముకుని తమ సాయశక్తుల పని చేసే పార్టీ కార్యకలాపాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి వాళ్లను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాజంపేట జనసేన నాయకులు, మాజీ డి అర్.డి ఎ సభ్యులు, ఎల్లటూరు. శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం రాత్రి సంబేపల్లి నల్ల గంగమ్మ రోడ్డు వద్ద ప్రమాదానికి గురై తిరుపతిలో చికిత్స పొందుతున్న వీరబల్లి లోని తొట్టి కాడ హరిజనవాడకు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాజన్న కుమారుడు రెడ్డి శేఖర్‌కు రూ.20,000 లు ఆర్థిక సాయం ఫోన్ పే ద్వారా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఆర్థిక సహాయం పట్ల రెడ్డి శేఖర్ కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

## శుక్రవారం కూరగాయల మార్కెట్‌కు సెలవు

బద్వేల్, అక్టోబర్ 4(ప్రభాతవార్త):



పట్టణంలోని కూరగాయల మార్కెట్లో సభ్యులుగా ఉన్న తుమ్మిశెట్టి వెంకటరమణ అకాల మరణం పొందారు. వెంకటరమణ మరణంతో దిగ్భ్రాంతికి గురైన మార్కెట్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆనవాయితీలో భాగంగా కూరగాయల మార్కెట్ల కు శుక్రవారం సెలవు ప్రకటించారు. అదే రోజు మార్కెట్ బయట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు ధర్మిశెట్టి అశోక్ రాయల్ తెలిపారు. కూరగాయల మార్కెట్లో సభ్యులుగా ఉన్న వెంకటరమణ మరణం తీరని లోటు అన్నారు. అందరితో కలిసి మెలిసి తిరుగుతూ ప్రతి ఒక్కరి తో మాట్లాడుతూ అందరి మనిషిగా ఉన్న వెంకటరమణ మరణం బాధాకరం. మార్కెట్లో ఎవరు చనిపోయిన వారికి సంతాపంగా ఆరోజు మార్కెట్కు సెలవు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఇందుకోసం ఆనవాయితీగా శుక్రవారం మార్కెట్ కు సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

పులివెందుల, అక్టోబరు 04, ప్రభాతవార్త :



రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. పులివెందులలోని పుల్లారెడ్డి హాస్పిటల్ వీధి, క్రిష్టియన్ లైన్, కచేరిరోడ్డు, పాత గంగిరెడ్డి హాస్పిటల్ వీధి, కచేరిరోడ్డు, తదితర ప్రాంతాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సచివాలయాల ప్రాంతాలలోని వీధులల్లో గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని, సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, కమిషనరు నరసింహారెడ్డి, వైస్‌ఛైర్మన్ హఫీజుల్లా, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలోనే ప్రజల వద్దకే సేవలు

కొండాపురం, అక్టోబరు 04, ప్రభాతవార్త :



ప్రజల వద్దకే అధికారులు వచ్చి సేవలు అందించేలా వైకాపా ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలి సుధీర్‌రెడ్డి అన్నారు. కొండాపురం మండలకేంద్రంలో బుధవారం పలు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు భరోసా కేంద్రం1, హెల్త్ సెంటర్ల ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేయగా కొండాపురంలోని అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి బాణసంచా పేలుస్తూ, డప్పులు వాయిస్తూ ఊరేగింపుగా వెళ్లారు. కోలాహలాల మధ్య ప్రభుత్వ కార్యాలయాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నారన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్‌క్లినిక్, ఇతరత్రా కార్యాలయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి ప్రజా నాయకుడికే ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనరు జగదీశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షురాలు లక్ష్మిదేవి, ఉపాధ్యక్షులు కె.వై.చంద్రశేఖర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చింతా రాజారెడ్డి, నవజ్యోతిరెడ్డి, కోడూరు రామసుబ్బారెడ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, యనమల చింతల నాగేష్, సత్యనారాయణరెడ్డి, అల్లం సత్య, రేగడిపల్లె నాగేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఏటూరు సూర్యనారాయణరెడ్డి, కొండు రామిరెడ్డి, కొండాపురం బుజ్జి, సుదర్శన్‌రెడ్డి, పెద్దిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, కాంట్రాక్టరు రామాంజులరెడ్డి, మండల అభివృద్ధి అధికారి నాగప్రసాద్, వ్యవసాయ అధికారి రామాంజులరెడ్డి, ఆరోగ్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారి ఆనందరావు,ఇతరశాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నలుగురు మట్కా బీటర్లు అరెస్టు

దువ్వూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలో మట్కా రాస్తున్న నలుగురు బీటర్లను అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు గ్రామంలో మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.6500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

విలేకర్లు కావలెను

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా : బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, చిట్వేలి

వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు

ఇంటర్వ్యూ తేది : 07-10-2023

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468.